RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

బుధవారం15 ఏప్రిల్ 2026

quicktodaynews.com



# అంబేద్కర్ ఆశయాల సాధనే తెలంగాణ రాజ్యాధికార పార్టీ లక్ష్యం

## పార్టీ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**జనగామ, ఏప్రిల్ 14(క్విక్ టుడే న్యూస్):** భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జనగామ జిల్లా తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం ముదిరాజ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సదానందం ముదిరాజ్ మాట్లాడుతూ. జ్ఞానమే ఆయుధంగా, పోరాటమే మార్గంగా అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా వెలిగిన మహనీయుడు అంబేద్కర్ అని కొనియాడారు. ఆయన కన్న కలలైన సామాజిక సమరసత, సమానత్వం





దిశగా తమ పార్టీ అడుగులు వేస్తోందని తెలిపారు. చదువుకో - సమీకరించు - పోరాడు అనే బాబాసాహెబ్ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, హక్కుల సాధన కోసం నిరంతరం శ్రమిస్తామని స్పష్టం చేశారు. రాజ్యాంగం కల్పించిన చైతన్యంతో అణచివేతపై ధిక్కార స్వరమై ప్రగతి పథంలో ముందుకు సాగుతామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, పట్టణ అధ్యక్షులు గడ్డం కృష్ణ, మైనార్టీ అధ్యక్షులు ఎండీ బబ్బులు, యూత్ నియోజకవర్గ అధ్యక్షులు బోడా రమేష్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్,సిద్దిపేట జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎండి పాషా, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.